హత్యా రాజకీయాలు వీడని వైసిపి

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలు ఛీకొట్టినా హత్యా రాజకీయాలను వైసిపి వీడలేదని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా, రాయదుర్గం మండలం, మెచ్చిరిలో తమ పార్టీ కార్యకర్త గొల్ల ఆదెప్ప హత్య బాధాకరమని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి అధినేత జగన్‌మోహన్ రెడ్డి బాటలోనే వైసిపి రౌడీ మూకలు పయనిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదెప్ప కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

వైసిపి పాలనలో అన్ని రంగాలూ వెనక్కు : యనమల

ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని రంగాలూ వెనక్కు వెళ్లిపోయాయని మాజీ మంత్రి, టిడిపి ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు విమర్శించారు. తమ ప్రభుత్వం గుర్తించిన గ్రోత్ ఇంజిన్‌లైన్ పోలవరం, నదుల అనుసంధానం, రాజధాని అమరావతి నిర్మాణం, విద్యుత్, పారిశ్రామిక రంగాలు తదితరాలను వైసిపి ప్రభుత్వం విస్మరించిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకపై వైసిపి దుష్ప్రచారం చేస్తోందని టిడిపి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కుదేలైన నిర్మాణ రంగానికి పునర్జీవం కల్పించడానికి, లక్షల మంది కార్మికులు ఉపాధిని తిరిగి పొందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చారని వివరించారు. లోడింగ్, రవాణా ఛార్జీలను మాత్రమే వసూలు చేసి ఇసుక అందిస్తున్నామని తెలిపారు.

13 అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికలు ప్రశాంతం

న్యూఢిల్లీ : ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు బుధవారం ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రాయ్‌గంజ్, రణఘాట్ దక్షిణ్, బాగ్దా, మానిక్తలా (పశ్చిమ బెంగాల్), బద్రీనాథ్, మంగళూర్ (ఉత్తరాఖండ్), జలంధర్ వెస్ట్ (పంజాబ్), డెహ్రా, హమీర్పూర్, నలాగర్ (హిమాచల్ ప్రదేశ్), రూపాలి (బీహార్), విక్రవాండి (తమిళనాడు), అమరవారా (మధ్యప్రదేశ్) అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు.

వేర్వేరు చోట్ల 800 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-చింతూరు (అల్లూరి జిల్లా)

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న అల్లూరి జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులో వేర్వేరు చోట్ల వాహన తనిఖీలు చేపట్టి 800 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈ మేరకు చింతూరు ఎఎస్‌పి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి తుహిన్‌సిన్హా వివరాలు వెల్లడించారు. ఒడిశాకు చెందిన సంజీవ్‌గెన్ను వద్ద మధ్యప్రదేశ్‌కు చెందిన అమిత్ గిరి, శివ దయాల్ దొరే, అలోక్ గోతం, రంజిత్ మావై, దుర్గేశ్ గోస్వామి 550 కిలోల గంజాయిని కొనుగోలు చేసి చేశారు. లారీలో గంజాయిని మధ్యప్రదేశ్‌కు తరలించేందుకు మోతుగూడెం గ్రామ శివారు అడవిలో లోడ్ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అమిత్ గిరి, శివ దయాల్ దొరే, అలోక్ గోతం పోలీసులకు పట్టుబడగా సంజీవ్‌గెన్ను, రంజిత్ మావై, దుర్గేశ్ గోస్వామి పరారయ్యారు. గంజాయిని, లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సీలేరు సమీపంలోని మంగంపాడు నుంచి భద్రాచలం మీదుగా హైదరాబాద్‌కు 250 కిలోల గంజాయిని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మజ్జి వెంకట్ సుమంత్, సతీష్‌రెడ్డి, జనగామ్‌కు చెందిన వివేక్ గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారు. వెంకట్ సుమంత్ కారులో గంజాయిని తరలిస్తుండగా.. సతీష్‌రెడ్డి, వివేక్ పైలట్‌గా కారుకు ముందు వెళ్తున్నారు. పోలీసులు తనిఖీలు చేపట్టగా సతీష్‌రెడ్డి, వివేక్ పరారయ్యారు. వెంకట్ సుమంత్ పోలీసులకు పట్టుబడాడు. గంజాయితోపాటు కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను రిమాండ్‌కు పంపుతున్నట్లు ఎస్‌పి తెలిపారు.

బిసి సంక్షేమ విద్యాలయాల్లో నాణ్యమైన విద్య, భోజనం అందిస్తాం : మంత్రి సవిత

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

రాష్ట్రంలోని అన్ని బిసి సంక్షేమ విద్యాలయాల్లో నాణ్యమైన భోజనం, విద్యను అందించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వప్రసాద్ ప్రసాద్, ఎంఎస్.రాజు, బండారు శ్రావణిలతో కలిసి అనంతపురం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 2014-19లోని బిసి రెసిడెన్షియల్ హాస్టళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో కేవలం రెండు బిసి రెసిడెన్షియనల్ పాఠశాలలను మాత్రమే తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం బిసి, ఎస్‌సి, ఎస్‌టి రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో నాణ్యమైన విద్య, భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చేనేతల అభివృద్ధి కోసం ప్రతి సోమవారం చేనేత దుస్తులు ధరించాలని ప్రజలను కోరారు.

కూతురిని చంపి తల్లి ఆత్మహత్య

- రాజకీయ బెదిరింపులే కారణమంటున్న కుటుంబసభ్యులు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

చిన్నారితో మమత, శాంత కుమార్ (ఫైల్ ఫోటో)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండల పరిధిలోని మల్లికార్జునపల్లి గ్రామంలో బుధవారం ఉదయం విషాద ఘటన చోటు చేసుకుంది. తొమ్మిది నెలల కూతురిని నీటితొట్టెలో వేసి, ఆపై తల్లి కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. కళ్యాణదుర్గం మండలం మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన శాంతకుమార్, మమత(25)లకు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మొదటి కుమార్తె అమ్మమ్మ ఇంటి వద్ద ఉండగా రెండో కుమార్తె తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. రెండు రోజుల క్రితం గ్రామంలో టిడిపి, వైసిపి మద్దతుదారుల మధ్య వివాదం జరిగింది. ఈ క్రమంలో శాంతకుమార్‌పై కేసు నమోదు అవుతుందనే ప్రచారం గ్రామంలో కొనసాగింది. దీంతో భార్య మమత తీవ్ర ఆందోళనకు లోనైంది. తన భర్తను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అన్న ఆందోళనతోనే బుధవారం ఉదయం తన ఇంట్లోని స్నానపు గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అంతకు ముందు తన తొమ్మిది నెలల చిన్నారిని నీటి తొట్టెలో పడేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. మమత అనారోగ్య సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు. అన్ని కోణాల్లో ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హరినాథ్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

టిడిపి ఆఫీసుపై దాడి కేసులన్నీ నేడు విచారణ

- ప్రకటించిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరులోని టిడిపి ఆఫీసుపై 2021లో జరిగిన దాడి కేసులో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ పలువురు వైసిపి అగ్రనేతలు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు గురువారం విచారణ చేయనుంది. వైసిపి ప్రభుత్వంలో సలహాదారుగా చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తాజాగా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఇప్పటికే ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, వైసిపి నేత దేవినేని అవినాష్ దాఖలు చేసిన పిటిషన్లతో కలిపి సజ్జల, ఆళ్ల పిటిషన్లను గురువారం విచారణ జరుపుతామని న్యాయమూర్తి జస్టిస్ విఆర్ కృపాసాగర్ వెల్లడించారు. అప్పిరెడ్డి, రఘురామ్, అవినాష్ వ్యాజ్యాలు బుధవారం విచారణకు రాగానే వాళ్ల తరపున సీనియర్ అడ్వకేట్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కల్పించుకుని, సజ్జల, ఆళ్ల పిటిషన్లను కూడా జత చేసి విచారణ జరపాలని కోరారు. అందుకు అనుమతించిన హైకోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు రామస్వామి

స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాల్సిందే..

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయనున్నట్టు విశాఖ వస్తున్న కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెంలో కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 1245వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ విభాగ కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి పోరాట కమిటీ నేతలు డి.ఆదినారాయణ, ఎన్.రామారావు, వరసాల శ్రీనివాసరావు, యు.రామస్వామి తదితరులు మాట్లాడారు. వర్కింగ్ క్యాపిటల్‌కు ఆర్థిక పరిపుష్టి కల్పించాలని, పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి తీసేందుకు రా మెటీరియల్స్ సమకూర్చాలని, వడ్డీపై రెండేళ్లు మారటోరియం విధించాలని, నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎనిమిది వేల మంది నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, ఉద్యోగులకు వేతనాలు సకాలంలో అందజేయాలని, కేంద్రం ఆంక్షలతో కోల్పోయిన ఉద్యోగులు, అధికారుల ఆర్థిక ప్రయోజనాలు, ప్రమోషన్లపై సానుకూల నిర్ణయం ప్రకటించాలని, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కంపెనీ భూములు, ఆస్తుల అమ్మకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బిజెపి కారణంగానే విశాఖ ఉక్కు నష్టాల్లోకి వెళ్లిపోయిందని తెలిపారు. దీక్షల్లో రైతు కూలీ సంఘం నేత రామారావు, దాసరి శ్రీనివాస్, కామేశ్వరరావు, కోటేశ్వరావు, వెంకటరావు, కె.మధుసూదనరావు, కె.అప్పారావు, జి.వేణుగోపాలరావు, సుబ్బయ్య, శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013.
బ్రాంచి ఆఫీసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.: 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)& రూల్ 9(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/లేదా సహ-రుణగ్రహీత, లేదా ప్రత్యేకించి వారి చట్టబద్ధ/ప్రతినిధులు (రుణగ్రహీతలు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)**కు తాకట్టుపెట్టబడినవి. వాటిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినవి. దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" మరియు "రికోర్స్ లేకుండా"** ప్రాతిపదికన **29.07.2024న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకం యొక్క ఏదేని వాయిదా/అమ్మకం కొనసాగింపలేకపోవుట యొక్క గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తి **సదరు 29.07.2024న మ॥ 2.00గం.లకు ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుంది. **ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్టు కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 27.07.2024న లేదా ముందుగా సా॥ 5.00గం.లోగా బ్రాంచి చిరునామా: 'టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలుచేయవలెను.** సెక్యూర్డ్ అసెట్/ స్థిరాస్తి యొక్క అమ్మకం అనునది ఇందు క్రింద వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే షరతు"పై విక్రయించబడుతుంది.

క్ర సం.	రుణ ఖాతా నం. మరియు బ్రాంచి	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా విధానం
3.	10514991 & 10687761	శ్రీ పదాల గోపి, శ్రీమతి పదాల అనురాధ, వర్ధాన్ కిరణ	అగ్రిమెంట్ నం.10687761 పరిధిలో మీచేత చెల్లించాల్సిన మరియు బకాయి రూ.2,06,518/- మరియు అగ్రిమెంట్ నం.10514991 క్రింద మీచేత చెల్లించాల్సిన మరియు బకాయి మొత్తాలు రూ.13,95,487/- వూర్తి మొత్తాలు రూ.16,02,005/- & 31.01.2022.	రూ. 9,95,000/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంబై ఐదు వేల మాత్రమే)	రూ. 99,500/- (రూపాయలు తొంబై తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: ఐటెం-1: కృష్ణా జిల్లా, నున్నా సబ్-రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నున్నా గ్రామపంచాయతి & గ్రామం, ఆర్.ఎస్.నం.758/2, సైటు విస్తీర్ణం 2200చ.గ.లు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** బి. భాస్కర్ రెడ్డి ఆస్తి& రోడ్డు, **దక్షిణం:** జెట్టి సాయి బాబా ఆస్తి, **పడమర:** సిహెచ్ వేంకటేశ్వర రావు ఆస్తి, **ఉత్తరం:** వై. వెంకట్ రెడ్డి & ఇతరుల ఆస్తి. ఈ సరిహద్దుల మధ్య జాయింట్ సైటు యొక్క 25చ.గ.లు లేదా 20.90చ.మీ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగంనకుగాను 1200చ.గ.లు లేదా 1003.32చ.మీ.లలో నిర్మించబడిన బ్లాక్ నం.1లో 2200చ.గ.లు లేదా 1839.48 చ.మీ.ల నివాస సైటు.

ఐటెం-2: అసెస్మెంట్ నం.3327, డోర్ నం.14-175/4జి గా "మహేశ్వరి టవర్స్", పేరు& స్టైల్‌లో బ్లాక్ నం.1, 3వ అంతస్తు ఫ్లాట్ పం. టిఎఫ్-జి లో నిర్మించిన పై పేర్కొన్న ఐటెం నం.1 ఆస్తి అపార్టుమెంట్స్. సరిహద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, మెట్లు & ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నం.టిఎఫ్-హెచ్, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్. దానికి సంబంధించిన ఈజిమెంట్స్ హక్కులన్నింటితో ఉమ్మడి ఏరియాలు& సదుపాయాలతో ఉమ్మడి హక్కులతోపాటు, అన్ని వసతులు, ఫిక్షర్స్, ఫిటింగ్స్‌తో 680చ.అ.ల ఉమ్మడి ఏరియా, 20చ.అ.ల ఉమ్మడి ఏరియా, 100చ.అ. కార్ పార్కింగ్‌తో 3వ అంతస్తులోని ఫ్లాట్ నం.టిఎఫ్-జి

5.	10556840	శ్రీ బండి శ్రీనివాస్ శ్రీమతి బండి సాయి లక్ష్మి	రూ.9,41,379/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఒక వేల మూడు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే)	రూ. 4,60,000/- (రూపాయలు నాలుగు లక్షల అరవై వేలు మాత్రమే)	రూ. 46,000/- (రూపాయలు నలభై ఆరు వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: నందిగామ ఎస్ఆర్ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామపంచాయతి ఏరియా, ముప్పల గ్రామంలో ఆర్‌సి నం.225/4, 225/5, ఎపిసిఆర్‌డిఎ ఎల్.పి. నం.28/2016, వద్ద రిజిస్ట్రర్డు సేల్ డీడ్ నం.1991/2019 ఆధారంగా, శ్రీ బండి శ్రీనివాస్ పేరున ఫ్లాట్ నం.27లో 150చ.గ.ల విస్తీర్ణం యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** 40-00అ.లు వెడల్పు రోడ్డు 30-0అ.లు, **దక్షిణం:** ఫ్లాట్ నం.26 సరిహద్దు, 45-0'అ.లు, **పడమర:** ఇతరుల ల్యాండ్ 30-0అ.లు, **ఉత్తరం:** ఫ్లాట్ నం.28 సరిహద్దు 45-0అ.లు ఈ సరిహద్దుల్లో అన్ని ఈజిమెంట్ హక్కులతో 150-0చ.గ.లు లేదా 125-419చ.మీ.ల విస్తీర్ణపు ఒపెన్ ల్యాండ్.

6.	10605834	శ్రీ చిగురుపాటి శ్రీనివాస రావు, శ్రీమతి చిగురుపాటి శ్రీ భాగ్యలక్ష్మి	Rs. 10,18,623/- ---------- 12-08-2023	రూ.6,90,000/- (రూపాయలు ఆరు లక్షల తొంబై వేలు మాత్రమే)	రూ. 69,000/- (రూపాయలు అరవై నాలుగు వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రర్డు సేల్ డీడ్ నం.3356/2019 ఆధారంగా శ్రీ సి. శ్రీనివాస రావు పేరున ఉన్న నందిగామ ఎస్ఆర్ఓ, ముప్పల గ్రామ పంచాయతి ఏరియా, ముప్పల గ్రామం, చందర్లపాడు మండలం, ఆం.ప్ర. వద్ద ఆర్.ఎస్.నం.225/4, 225/5, ఎల్.పి.నం.28/2016, విస్తీర్ణం 150చ.గ.ల ఫ్లాట్ నం.23 యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 40-00అ.లు వెడల్పు రోడ్డు, **పడమర:** రావూరి విశ్వనాథం & ఇతరుల ల్యాండ్ 30-0అ.లు, **ఉత్తరం:** ఫ్లాట్ నం. 24 సరిహద్దు 45-0అ.లు, **దక్షిణం:** ఫ్లాట్ నం.22 సరిహద్దు, 45-0అ.లు.

7.	TCHHL08 03000100 084395	శ్రీ మోడెంటి దుర్గా ప్రసాద్ & శ్రీమతి మోండేటి రూపవతి	రూ.29,16,115/- (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల పదహారు వేల నూటా పదిహేను మాత్రమే) & 15.11.2022	రూ.22,25,000/- (రూపాయలు ఇరువై రెండు లక్షల ఇరువై ఐదు వేలు మాత్రమే)	రూ. 2,22,500/- (రూపాయలు రెండు లక్షల ఇరువై రెండు వేల ఐదు వందలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రర్డు సేల్ డీడ్ నం.2029/2017 ఆధారంగా శ్రీ మోండేటి దుర్గా ప్రసాద్ పేరున ఉన్న అంబాపురం గ్రామం, అంబాపురం గ్రామపంచాయతి ఏరియా, విజయవాడ రూరల్ మండలం, నున్నా సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్దగల ఆర్ఎస్ నం.99/4 & 99/5ఎ, ఆర్.ఎల్.పి.నం.361/2010/విజెఎ, ఫ్లాట్ నం.61, డోర్ నం.1-9 సమీపంలో పూర్తి విస్తీర్ణం 206.0చ.గ.లకుగాను 36.0చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతోపాటు 800.0చ.అ.ల నిర్మాణ ఏరియాతో "లక్ష్మి శ్రీనివాస టవర్స్" యొక్క రెండవ అంతస్తులో తూర్పు వైపు ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: **తూర్పు:** ఇతరులకు డి. రాజాగోపాల రాజుచేత విక్రయించబడిన ఆస్తి-34.0అ.లు, **దక్షిణం:** పి. వర ప్రసాదమ్మ యొక్క 54.0అ.ల ఫ్లాట్ నం.60, **పడమర:** 33.0అ.ల వెడల్పు రోడ్డు, 34.0అ.లు, **ఉత్తరం:** పి. నరేంద్ర బాబు యొక్క 54.6అ.ల ఫ్లాట్ నం.62. **ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్& మెట్లు, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై.

8.	10229198	శ్రీ కొలంగి యేడుకొండలు (రుణగ్రహీత) శ్రీమతి కొలంగి వీరరాయమ్మ (సహ-రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	రూ.5,45,000/- (రూపాయలు ఐదు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే)	రూ. 54,500/- (రూపాయలు యాభై నాలుగు వేల ఐదు వందలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్, సుబ్బయ్య గూడెం గ్రామపంచాయతి & గ్రామం, వద్దగల ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2బి1, ఎపిసిఆర్‌డిఎ విజయవాడ వారిచే ఆమోదించబడిన లేఔట్ ఎల్.పి.నం.53/2016, లేఔట్ ప్లాన్ ఫ్లాట్ నం.207, విస్తీర్ణం 248.75చ.గ.లు. సరిహద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నం. 208, **దక్షిణం:** ఫ్లాట్ నం.206, **పడమర:** 40-0అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. పై సరిహద్దుల్లో 248.75చ.గ.లు లేదా 207.97చ.మీ.ల విస్తీర్ణంల ఈజిమెంట్స్& దాని అనుబంధం హక్కులతోపాటు ఖాళీ సైటు.

9.	10124413	శ్రీ ఎస్. కోటేశ్వర రావు, శ్రీమతి ఎస్. పుష్పలత	రూ.20,72,293/- (రూపాయలు ఇరువై లక్షల డెబ్బై రెండు వేల రెండు వందల తొంబై మూడు మాత్రమే) & 12.10.2022	రూ. 17,00,000/- (రూపాయలు పదిహేడు లక్షలు మాత్రమే)	రూ.1,70,000/- (రూపాయలు ఒక లక్ష డెబ్బై వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రర్డు సేల్ డీడ్ నం.12939/2017 ఆధారంగా శ్రీ సంకబత్తుల కోటేశ్వర రావు పేరున ఉన్న కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట ఎస్ఆర్ఓ పరిధిల్లో వాత్సవయి మండలం, భీమవరం గ్రామం & గ్రామపంచాయతి లోగల టిఎలేపి నం.141/2015/ఆర్, రెఫరెన్స్ ఆర్.సి.నం.సిఎఫ్‌జి 5-10/2013 తేది: 02.04.2015 క్రింద ఆమోదిత డి.టి.సి.పి. లేఔట్ నం.3217/138/2015/ఆర్3 ప్రకారం ఆర్.ఎస్.నం.లు 327/1బి,2,3, 328/1(పి), 2ఎ1, 2ఎ2, 2బి మరియు 330/2ఎ(పి) & 327/2, ప్లాట్ నం.115 లో ఎక.2.00సెంట్లు యొక్క 516 చ.గ.ల విస్తీర్ణంతో భాగం మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** 33-0అ.ల వెడల్పు రోడ్డు 99-0అ.లు, **పడమర:** ప్లాట్ నం.లు 138, 137, 136లో 99-0అ.లలో ఆస్తి., **ఉత్తరం:** ప్లాట్ నం.128 లో ఆస్తి 47-0అ.లు, **దక్షిణం:** ప్లాట్ నం.124లో ఆస్తి 47-0అ.లు.

10	10134363	శ్రీమతి సల్లాని చక్రవర్తుల సౌజన్య, శ్రీ రాజమణికంఠం కె.	రూ.25,99,363/- (రూపాయలు ఇరువై ఐదు లక్షల తొంబై తొమ్మిది వేల మూడు వందల అరవై మూడు మాత్రమే) & 14.04.2022	రూ. 14,00,000/- (రూపాయలు పద్నాలుగు లక్షలు మాత్రమే)	రూ. 1,40,000/- (రూపాయలు ఒక లక్ష నలభై వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-డిస్ట్రిక్ట్, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామపంచాయతి, ఆర్.ఎస్.నం.119/2, ప్లాట్ నం.4, సైటు విస్తీర్ణం 246.8చ.గ.లు. సరిహద్దులు: **తూర్పు:** 33'అ.ల వెడల్పు రోడ్డు-40.4అ.లు, **దక్షిణం:** రామకృష్ణ నగర్-55.0అ.లు, **పడమర:** ఎం వి రమణకు చెందిన ప్లాట్ నం.3, 40.4అ.లు, **ఉత్తరం:** జిఆర్ సుబ్రమణ్యంకు చెందిన ప్లాట్ నం.5, 55.0అ.లు, **ఈ సరిహద్దుల మధ్య 246.8చ.గ.లు లేదా 206.35చ.మీ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 49.2చ.గ.లు లేదా 41.1చ.మీ.ల సూచించబడాలని ఉమ్మడి భాగం.**

షెడ్యూలు-బి: పై పేర్కొన్న పూర్తి షెడ్యూలు-ఎలో రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1లో "బాలాజీ టవర్స్" పేరు& స్టైల్‌లో నిర్మించిన అపార్టుమెంట్ ఆస్తి. సరిహద్దులు: **తూర్పు:** ఈ ఫ్లాట్ మరియు ఎస్ఎఫ్-2 మధ్య ఉమ్మడి గోడ, **దక్షిణం:** ఒపెన్ టు స్కై